# రాస్ కృషి విజ్ఞాన కేంద్రం, తిరుపతి

వనస్థలి, కరకంబాడీ పోస్ట్, రేణిగుంట మండలం, తిరుపతి జిల్లా – 517520

భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి (ICAR), న్యూ ఢిల్లీ మరియు ATARI, హైదరాబాదు

# వికసిత్ భారత్ సంకల్ప్ రథ యాత్ర

## కిసాన్ క్రెడిట్ కార్డు (KCC) పథకం – తరచుగా అడిగే ప్రశ్నలు & సమాధానాలు

**1. KCC (కిసాన్ క్రెడిట్ కార్డ్) ప్రయోజనం ఏమిటి?**

బ్యాంకింగ్ వ్యవస్థలో సౌకర్యవంతమైన మరియు సరళీకృత ప్రక్రియ ద్వారా రైతులకు స్వల్పకాలిక రుణాన్ని అందించడం.

కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా ఈ క్రింది వాటికి స్వల్పకాలిక రుణాలు పొందవచ్చు:

- పంటల సాగు ఖర్చు
- కోత అనంతర ఖర్చులు
- వ్యవసాయ మార్కెటింగ్ రుణాలు
- రైతుల ఇంటి ఖర్చులు
- వ్యవసాయ ఆస్తుల నిర్వహణ
- పశుసంవర్ధక పరిశ్రమ
- మత్స్య పరిశ్రమ నిర్వహణ
- డైరీ నిర్వహణ

**2. KCC కోసం దరఖాస్తు చేయడానికి అవసరమైన పత్రాల జాబితా ఏమిటి?**

- రైతు వివరాలు నింపిన అప్లికేషన్ ఫార్మ్
- ఆధార్ కార్డ్ కాపీ
- రైతు ఫోటో
- పాన్ కార్డ్/ఫారం 60
- భూమి పాసు బుక్
- రైతు అడ్రస్ ప్రూఫ్

**3. కిసాన్ క్రెడిట్ కార్డు (KCC) కింద రుణాలకు ఏదైనా గ్యారంటీ/తనఖా అవసరమా?**

- ✓ 1, 60,000 రూపాయల వరకు ఎటువంటి హామీ లేకుండా రుణం పొందవచ్చు. ఇటువంటి రుణాలకు పంట ఉత్పత్తినే హామీగా తీసుకోబడును.
- ✓ 1,60,000 రూపాయల కన్నా ఎక్కువ రుణం పొందటానికి భూమి తనఖా లేదా మూడవ వ్యక్తి హామీ అవసరం

**4. కిసాన్ క్రెడిట్ కార్డు పథకం కింద ఏ ప్రయోజనాలు అందించబడతాయి?**

- కిసాన్ క్రెడిట్ కార్డు పథకం కింద, పశువోషణ, పాడిపరిశ్రమ, చేపల పెంపకం సహా వ్యవసాయం మరియు అనుబంధ రంగాలకు స్వల్పకాలిక రుణాలు సంవత్సరానికి 7% వడ్డీ రేటుతో రైతులకు రూ.3.00 లక్షల వరకు రుణాలు లభిస్తాయి.
- రుణం తీసుకున్న రైతులు సకాలంలో అనగా ఒక సంవత్సరంలోపు రుణం చెల్లించగలిగితే ప్రాంప్ట్ రీపేమెంట్ ఇన్సెంటివ్ కింద వడ్డీ రేటులో 3% రాయితీ సదుపాయం కలదు అనగా సంవత్సర వడ్డీ రేటు 4% మాత్రమే వర్తిస్తుంది. ఈ సదుపాయం పాడిపరిశ్రమ, చేపల పెంపకం & వ్యవసాయ అనుబంద రంగాలలో 2,00,000 రూపాయల స్వల్పకాలిక రుణం తీసుకున్న వారికి వర్తిస్తుంది.

**5. కిసాన్ క్రెడిట్ కార్డుకు ఎవరు అర్హులు?**

- రైతులు & రైతు మహిళలు
- సాగు ఉమ్మడి రుణం తీసుకొనే వారు
- కౌలు రైతులు
- స్వయం సహాయక సంఘాల రైతులు
- చేపల పెంపకం చేపట్టే వారు
- పశు సంవర్ధక మరియు పాడి రైతులు

**7. కిసాన్ క్రెడిట్ కార్డు యొక్క చెల్లుబాటు వ్యవధి ఎంత?**

ఒక కిసాన్ క్రెడిట్ కార్డు ఐదు సంవత్సరాల పాటు చెల్లుతుంది. కార్డు రెన్యువల్ తరువాత ఋణ పరిమితి తగ్గటం, పెరగటం అనేది రైతు ఋణ చెల్లింపు విధానంపై ఆదారపడును.

**8. eNWR పథకం అంటే ఏమిటి?**

ఈ పథకం కింద మార్కెట్ ధర తక్కువగా ఉన్నప్పుడు చిన్న మరియు సన్నకారు రైతులను మార్కెట్ నష్టాల నుండి రక్షించటం కోసం, పంట ఉత్పత్తి గోదాములో ఉంచిన రిసిప్ట్ పై హామీతో పంట ఉత్పత్తిపై ఇచ్చే రుణానికి సమానంగా ఆరు నెలల వ్యవధి వరకు రుణం పొందే సదుపాయం కలదు.

*****


మరింత సమాచారం కొరకు సంప్రదించండి

డా.ఎస్.శ్రీనివాసులు
సీనియర్ శాస్త్రవేత్త మరియు హెడ్
7981070420

శ్రీ టి. రాము కుమార్
వ్యవసాయ విస్తరణ శాస్త్రవేత్త
8985090085